# TOPPERS LIST FOR THE ADMITTED BATCH 2022-2025

# ANDHRA UNIVERSITY, VISAKHAPATNAM,

## AU U.G. 2022-25 RANKERS (COLLEGE CODE: 272)

| S.NO | NAME OF THE STUDENT | GROUP | AU HALL TICKET NUMBER | CGPA | RANK | PHOTO |
|---|---|---|---|---|---|---|
| 1 | GUNDRU VENKATA SAI KEERTHI | BBA | 122127207027 | 9.00 | **3** |  |
| 2 | PALLETI PALLAVI | B.COM | 122127204036 | 8.96 | **3** |  |
| 3 | PRESINGU HARIPRIYA | B.COM | 122127204043 | 8.96 | **3** |  |

ఈనాడు
epaper.eenadu.net

# డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల సత్తా

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఏయూ డిగ్రీ ఫలితాల్లో నగరంలోని ఆదిత్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కార్యదర్శి సుగుణా రెడ్డి తెలిపారు. మంగళవారం రామ్‌నగర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీసీఏ విభాగంలో డి.ధనలక్ష్మి, ఏ.పావని, పి.ఖ్యాతిశ్రీ, బి.శిరీష, జి.రిఫిక, బీబీఏ విభాగంలో కె.మహిత, వి.మౌనిక, జి.వెంకటసాయి కీర్తి, బీఎస్సీలో ఎం.యమున, ఎస్. మోనిక విషాల్, బీకాంలో పి.పల్లవి, హరిప్రియ ప్రతిభ చూపారన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పైడా మహిళా కళాశాలలో విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ డాక్టర్ సరోజ్ తెలిపారు. తమ కళాశాలలో బీఎస్సీ విద్యార్థులు ఎస్.రుచిత, కె.నిఖిత, ఎం.గౌతమి, బీకాంలో శిరీష ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ప్రతిభ చూపిన వారిని విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, పిన్సిపల్, ఇతర అధ్యాపకులు అభినందించారు.



రామ్‌నగర్ ఆదిత్య కళాశాలలో..




పైడా మహిళా కళాశాలలో..

Date : 28/05/2025 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

సాక్షి

# విద్యార్థుల ఉన్నతే లక్ష్యం

**డాబాగార్డెన్స్:** తమ కళాశాలల పిల్లలు చదువు పూర్తయి కళాశాల వదిలి వెళ్తున్నప్పుడు డిగ్రీతో పాటు ఓ కంపెనీలో ఉద్యోగం పొందిన సర్టిఫికెట్‌తో వెళ్లాలన్నదే ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి లక్ష్యమని ఆ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణారెడ్డి తెలిపారు. ఏయూ డిగ్రీ ఫలితాల్లో ఆదిత్య కళాశాల విద్యార్థులు పలు ర్యాంకులు సాధించిన విషయమై మంగళవారం రామ్‌నగర్ ఆదిత్య క్యాంపస్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. అనంతరం సుగుణారెడ్డి మాట్లాడుతూ ఏయూ పరిధిలో 190 కళాశాలలకు సంబంధించి ప్రకటించిన 20 ర్యాంకుల్లో 12 ర్యాంకులు ఆదిత్య విద్యార్థులే సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రకటించిన డిగ్రీ కోర్సు వివిధ విభాగాల్లో 1,2,3 ర్యాంక్‌లతో పాటు మొత్తం 12 ర్యాంకులు ఆదిత్య డిగ్రీ విద్యార్థులే కైవసం చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. 2024-25లో ఇప్పటి వరకు 15120 క్యాంపస్ ప్లేస్‌మెంట్లు కైవసం చేసుకోవడమే కాక విద్యా ప్రమాణాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచినందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులను ఆమె అభినందించారు.



**ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సెక్రటరీ సుగుణారెడ్డి**

28/05/2025 | Visakhapatnam(Visakhapatnam South) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# డిగ్రీ ఫలితాల్లో 'ఆదిత్య'కు ర్యాంకుల పంట



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల కార్యదర్శి డాక్టర్ సుగుణారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్, అధ్యాపకులు

విశాఖపట్నం(మహారాణిపేట), మే 27(ఆంధ్రజ్యోతి): డిగ్రీ పరీక్షల్లో తమ విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించారని విశాఖపట్నంలోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల కార్యదర్శి డాక్టర్ సుగుణారెడ్డి తెలిపారు. కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో తొలి మూడు ర్యాంకులతో పాటు మొత్తం 12 ర్యాంకులను తమ కళాశాల విద్యార్థులే కైవసం చేసుకున్నారన్నారు. బీసీఏ విభాగం నుంచి దున్నా ధనలక్ష్మి, ఆమ్‌జూర్ పావని, పెనుమత్స కాంతిశ్రీ ప్రథమ, ద్వితీయ, బోడుపు శిరీష తృతీయ ర్యాంకులు సాధించినట్టు చెప్పారు. అలాగే బీబీఏలో మూడు ర్యాంకులు, బీఎస్సీలో రెండు ర్యాంకులు, బీకాంలో రెండు ర్యాంకులు తమ విద్యార్థులు సాధించినట్టు వివరించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇ.ఎన్.ధనుంజయరావు ప్రత్యేక అభినందనలు తెలిపారన్నారు. 2024-25 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా తమ విద్యార్థులు 15 వేల మందికిపైగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లు సాధించారన్నారు. విశాఖలో ఆదిత్య కళాశాల ద్వారా ఐదు వేల మంది ఉద్యోగావకాశాలను పొందినట్టు తెలిపారు. విద్యార్థులు డిగ్రీ పట్టాతో పాటు జాబ్ ఆఫర్ లెటర్ సైతం తీసుకువెళుతూ తల్లిదండ్రుల కళ్లలో ఆనందాన్ని నింపుతున్నారన్నారు. ఈ సమావేశంలో రీజనల్ మేనేజర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్, అధ్యాపకులు కె.కుమార్, మురళీమోహన్, అలీ, కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

28/05/2025 | Visakhapatnam | Page : 11
Source : https://epaper.andhrajyothy.com